# విషయసూచిక


★ పత్తి రైతుకు పెను సవాల్ గులాబిరంగు పురుగు 8
... వెంకటేశ్వర్లు
★ రబీ మినుము సాగు ... శివరామకృష్ణ 10
★ ఈ మాసం వ్యవసాయ పనులు ... అన్నదాత బ్యూరో 14
★ కోళ్ల ఫారం చక్కని ఉపాధి మార్గం ... హరికృష్ణ 20
★ శనగసాగులో ఈ రకాలు మేలు ... జయలక్ష్మి 22
★ సేంద్రియ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్న రైతునేస్తం ఫౌండేషన్ ... గోపిచంద్ 26
★ ఆహారంలో సుస్థిరతను సాధించడం ఎలా! 28
... విజయాఖాదర్
★ జొన్నసాగులో అధికదిగుబడికి... రాంబాబు 30
★ రబీ వేరుసెనగసాగు ఇలా... మధుకర్ రావు 34
★ కందిలో సమగ్ర సస్యరక్షణ మేలు ... ఓంప్రకాశ్ 38
★ మొక్కజొన్నలో అధిక దిగుబడికి సూచనలు 40
... లవకుమార్‌రెడ్డి
★ ఉద్యానపంటల్లో ఈ మాసం పనులు 46
... ఆర్.వి.ఎస్.కె. రెడ్డి
★ విత్తనాలు కొనే ముందు... రజియా సుల్తానా 50
★ రైతుల ఆదాయం రెట్టింపయ్యేనా! ... పూర్ణచంద్రరావు 54
★ కలుపు యాజమాన్యం-రైతు సమస్యలకు పరిష్కారాలు ... డా.ఎ.ఎస్.రావు 59
★ జాబులు – జవాబులు ... సూర్యనారాయణ, నారాయణరెడ్డి, సత్యనారాయణరావు 60
★ వరుస కరవులతో అల్లాడుతున్న అన్నదాత 63
... శ్రావణి








మొక్కజొన్న రైతును కలవరపెడుతున్న కత్తెరపురుగు
... లక్ష్మీప్రసాద్ 12





ప్రకృతిని ప్రేమించిన మట్టిమనిషి విజయ్‌రామ్
.... రాజు 16





క్యారెట్ సాగు చేయాలనుకుంటున్నారా...
.... సౌజన్య 43





బంగాళాదుంప సాగుకు తరుణమిదే...
.... పరాత్పరరావు 56



అన్నదాత

ప్రధాన సంపాదకుడు
**రామోజీరావు**

కార్యనిర్వాహక సంపాదకుడు
**అమిర్నేని హరికృష్ణ**

**సంపుటి : 50**
**సంచిక : 10**
పేజీలు : 68
**అక్టోబరు 2018**



రచనలు పంపాల్సిన చిరునామా:
ఎడిటర్, అన్నదాత,
ఈనాడు కాంప్లెక్స్, సోమాజీగూడ,
హైదరాబాదు-500 082.
ఫోన్: 040-23315528 Ext. 410
9959021272
ఫ్యాక్స్: 040-23319698
email: annadata@eenadu.net



విడి సంచిక రూ.20/–
సంవత్సర చందా రూ.200/–

సంవత్సర చందాను
డి.డి లేదా ఎం.ఒ పంపవలసిన చిరునామా:
వసుంధర పబ్లికేషన్స్,
సర్క్యులేషన్ డిపార్ట్‌మెంట్,
ఈనాడు బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్,
రామోజీ ఫిల్మ్‌సిటీ,
రంగారెడ్డి జిల్లా - 501 512
ఫోన్: 040-22232223 Ext. 4941
email: vasupubl@eenadu.net


*గమనిక:* వ్యవసాయ, అనుబంధ రంగాల్లో శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలు, సూచనలు రైతాంగానికి అందించి, వారిలో అవగాహన, చైతన్యాన్ని పెంపొందించడమే అన్నదాత లక్ష్యం. వ్యాసాల్లోని శాస్త్రీయ సమాచారాన్ని అన్నదాత పత్రిక సంపాదకవర్గ సూచనలుగా భావించరాదు.


Owned, Printed, Published and Edited by Ramoji Rao & Published from Vasundhara Publications, D.No. 6-3-569/3, Eenadu Complex, Somajiguda, Hyderabad-500 082 and Printed at Colorama Printers Private Limited., 15/A/1, S.V.Co.op Industrial Estate, Jeedimetla, Medchal District - 500 055, Telangana, Tel: Hyderabad 23318181 ; Visakhapatnam: 08966-264641; Vijayawada: 2862111; Tirupati: 08585-272151; Anantapuramu: 273444; Karimnagar: 2223216; Rajamahendravaram: 2468991; Suryapet: 221146; Guntur: 2512142; Nellore: 2338734; Srikakulam: 240101; Kurnool: 252813; Cuddapah: 270011; Tadepalligudem: 228881; Warangal: 2559901; khammam: 255661; Nizamabad: 245661; Mahabubnagar: 276376; Ongole: 256777; New Delhi: 23752440; Mumbai: 24982818; Chennai: 28232390; Bengaluru: 25583804.

# పీతల ఎగుమతిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



## పోషక విలువలు



పీతల్లో సంతృప్త కొవ్వులు తక్కువగా, మాంసకృత్తులు అధికంగా ఉంటాయి. 100 గ్రా. మాంసానికి 60 కిలో క్యాలరీల శక్తి, 18గ్రా. మాంసకృత్తులు, 1.5 గ్రా. కొవ్వు పదార్థాలు, 3.1 మి.గ్రా. నయాసిన్, 150మి.గ్రా. భాస్వరం, 1370 మి.గ్రా. కాల్షియం, 300 మి.గ్రా. సోడియం, 22 మి.గ్రా. ఇనుము, విటమిన్-సి, విటమిన్-బి12, రైబోఫ్లావిన్, జింక్, మెగ్నీషియం, కాపర్, సెలీనియం అధికంగా లభిస్తాయి. పీతల్లో అడుగుభాగంలో ఉండే మెత్తని కణజాలం ఎంతో రుచితోపాటు అనేక పోషక విలువల్ని కలిగి ఉంటుంది. ఇది సులభంగా జీర్ణమవుతుంది. కనుక అన్ని వయస్సుల వారు తేలిగ్గా తినవచ్చు. వీటిలో లభించే ఒమేగా-3 ఫాటీ ఆమ్లాల వల్ల గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు. ఇవి పిల్లల్లో మెదడు చురుకుదనాన్ని పెంపొందిస్తాయి. సాధారణంగా సముద్ర జీవుల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. అయితే ఇది పీతల్లో మరింత ఎక్కువ మోతాదులో లభిస్తుంది. సెలీనియం వ్యాధి నిరోధకశక్తిని పెంపొందించటంలో తోడ్పడుతుంది. అదే విధంగా థైరాయిడ్ హార్మోన్ విడుదల పునరుత్పత్తి, ఇతర జీవక్రియలు సక్రమంగా జరగటానికి సెలీనియం ఎంతో అవసరం. పీతల్లో క్రోమియం కూడా అధికంగా ఉంటుంది. ఇది ఇన్సులిన్, గ్లూకోజ్ స్థాయిని నియంత్రించటంలో ప్రధానపాత్ర వహిస్తుంది. వీటిలో అధికంగా లభించే కాల్షియం వల్ల ఆస్టియోపోరోసిస్ ఎముకల సమస్యలు ఉన్న రోగులకు ఇది మంచి ఆహారం.

పీతలు సాధారణంగా దృఢమైన ఖైటిన్ (కాల్షియం కార్బోనేట్) అనే పదార్థంతో నిర్మితమై ఉంటాయి. సుమారు 850 రకాల జాతుల పీతలు మంచినీటిలోనూ, బురద, నేలపై, ఉష్ణ, సమశీతోష్ణ మండలాల్లో నివసిస్తాయి. ఇవి మంచిరుచిని, ఎన్నో పోషకవిలువల్ని కలిగి ఉంటాయి.

## పీతల స్వభావం:

పీతలు సాధారణంగా ఒక వైపుకి గమనం చేస్తాయి. కొన్ని జాతుల పీతలు ముందువైపుకి, కొన్ని జాతుల పీతలు వెనకవైపుకి నడుస్తాయి. ఇవి బురద నేల, ఇసుక నేలల్లో బొరియలు చేసుకొని వాటిలో నివసిస్తాయి. పీతలు మొదట శాకాహారమైన నాచును తీసుకుంటాయి. తద్వారా ప్రౌఢదశ చేరేనాటికి అన్నిరకాల జీవుల్ని అనగా ఫంగస్, బాక్టీరియా, మొలస్కా, క్రస్టేసియా, చిన్న చిన్న మొక్కల్ని, నాచును, ఇతర పురుగులను ఆహారంగా తింటాయి. సాధారణంగా పీతలు సముద్ర తీరప్రాంతాల్లో, మడ అడవుల పరిసరాల్లో, బురదనీటిలో నివసిస్తాయి. పీతల్ని పట్టే విధానం చాలా విచిత్రంగా ఉంటుంది. వీటిని వేటాడే సమయంలో మత్స్యకారులు జతలు జతలుగా విడిపోయి వంకర తిరిగిన ఇనుప ఊచల సహాయంతో బొరియల్లోని పీతల్ని పడుతూ ఉంటారు. కొన్ని సమయాల్లో బలమైన కొంకీలు వంటి డెక్కలతో ఇవి కరుస్తాయి. మత్స్యకారులు వారి వృత్తిలో భాగంగా వీటిని చాకచక్యంగా బొరియల్లోంచి పడతారు. ఒక్కొక్కరు రోజుకు 20 నుంచి 50 పీతల్ని పడతారు. వీటికి ఉండే కొంకీలు వంటి డెక్కలు రంగు, పరిమాణాన్నిబట్టి ధర లభిస్తుంది.

## పీతల ఎగుమతి:

మనదేశపు పీతలకు విదేశాల్లో చాలా డిమాండ్ ఉంటుంది. పీతలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయటం వల్ల మత్స్యకారులకు పచ్చవి, ఎరుపువి అయితే కిలోకి రూ.800, బురద పీతలైతే కిలోకి రూ.200-300 ధర పలుకుతున్నాయి. వీటిని తూర్పు ఆసియా దేశాలన తైవాన్, థాయిలాండ్, మలేషియా, వియత్నాం, సింగపూర్ మొదలైన దేశాలకు వెదురుబొంగులతో చేసిన బుట్టల్లో పెట్టి ఎగుమతి చేస్తున్నారు. ఇలా చేయటం ద్వారా తగినంత గాలి చేరి పీతలు 5-6 రోజుల వరకు బతికే ఉంటాయి. ఒక్కొక్క వెదురు బట్టలో 15-20 కిలోల పీతల్ని పెట్టి ఎగుమతి చేస్తారు. **వీటిలో పచ్చపీతలు వాణిజ్యపరంగా అత్యంత విలువ కలిగి ఉంటాయి.** సుమారుగా ఒక్కొక్కటి 3-4 కిలోల బరువుంటాయి. వీటికి కిలోకి రూ.800 నుంచి 1000 వరకు ధర పలుకుతుంది. కాబట్టి మత్స్యకారులు వీటిని వేటాడి మనుగడ సాగిస్తారు. ప్రస్తుతం సమాజంలో నెలకొన్న ఆహార కొరతను బట్టి కనీసం కొంత జనాభా వీటిని తినడం వల్ల ఆహార భద్రతకు అంతరాయం ఏర్పడకుండా శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందటంతో పాటు మత్స్యకారుల జీవన పరిస్థితి మెరుగుపడుతుంది. మనదేశంలో పీతలకు ప్రత్యేక పరిశోధన సంస్థలు ఇప్పటివరకు లేవు. పీతస్పాన్‌ను ప్రయోగశాలలో అభివృద్ధి పరచి మత్స్యకారులకు అందిస్తే వారి జీవనాన్ని మెరుగుపరచడంతో పాటు, విదేశీ మారకద్రవ్యాన్ని కూడా పొందవచ్చు.

## పునరుత్పత్తి విధానం:

పునరుత్పత్తిలో భాగంగా మగపీతలు ఆడపీడల్ని ఆకర్షించే విధానం పలురకాలుగా ఉంటుంది. ఇవి కొన్ని రసాయనాలను (పెరమోన్స్) విడుదల చేయడం, కొన్ని శబ్దాలు చేయడం, కొన్ని సంకేతాలను విడుదల చేయటం, మగపీతల్లో ఉండే రెండు పెద్ద పెద్ద కొంకీలు వంటి ఎరుపు, నీలిరంగు డెక్కలతో ఆడ పీతలను ఆకర్షిస్తాయి.

డా. కె.సుమన్ కళ్యాణి, వై. సుబ్రహ్మణ్యం, ఎం.శ్రీనిజ,
సి.టి.ఆర్.ఐ, రాజమహేంద్రవరం,
ఫోన్: 9440999035